JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 294 13 శనివారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించాలి




జనసైన్యం సిటి

ప్రతిష్టాత్మక ఐఐటి మరియు నీట్ పరీక్షలలో అవకతవకలు జరగడం దేశ ప్రతిష్టకు భంగం కలుగుతుందని, అన్ని పరీక్షల్లో అవకతవకలు జరగడం, నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించడం విద్యా వ్యవస్థకు సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ వద్ద ఎన్ఎస్‌యుఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నిరసన ర్యాలీకి కాంగ్రెస్ నేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ హాజరై నీట్ పరీక్ష రద్దు చేయడం, మళ్ళీ నిర్వహించడం చాలా అవమానకరమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నీట్ పరీక్షను రద్దు చేయడం చాలా అవమానకరమని తెలిపారు. ఇటీవల చాలామంది యువకులు, విద్యార్థులు జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో సైతం నీట్ మరియు ఐఐటి పరీక్షల రద్దు పట్ల నిర్వహించిన ధర్నా కార్యక్రమం ప్రభుత్వానికి గుణపాఠం లాంటిదని వారు చెప్పారు.

సాంకేతిక సమస్యలైన డేటా లభించకపోవడం, సర్వర్ మొరాయించడం, సాంకేతిక లోపాలు అధికంగా ఉండడం, సరైన పర్యవేక్షణ లోపించడం మన విద్యా విధానానికి అడ్డంకిగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చైనా దేశంలో పరీక్ష పేపర్లు లీక్ చేసిన వారికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తారని గుర్తుచేశారు.విద్యార్థులు పేపర్ లీక్ కాలేదని వాదిస్తున్నప్పటికీ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని అనుకోవడం అవమానకరమని చెప్పారు. ఈ సంవత్సరం ఐఐటి రూర్కీ వారు ఐఐటి అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించారని గుర్తు చేశారు.పరీక్షల నిర్వహణలో తప్పులు ఉన్నాయని, అవకతవకలు చోటు చేసుకున్నాయని విచారం వ్యక్తం చేస్తూ, ఐఐటి రూర్కీ సంస్థకు ప్రశ్నపత్రాలను సిద్ధం చేసే బాధ్యత నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. చరిత్రలో మొట్టమొదటిసారిగా ఐఐటి అడ్వాన్స్‌డ్ పేపర్ కూడా లీక్ అవ్వడం చాలా బాధాకరమన్నారు. అడ్వాన్స్‌డ్ పరీక్ష చాలా కీలకమైనదని, ప్రపంచంలో మన విద్యా వ్యవస్థకు ఎంతో గౌరవం ఉందని, కానీ ఈ పేపర్ లీకేజీ వల్ల ఆ గౌరవం క్షీణించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

మొట్టమొదటిసారిగా ఐఐటి అడ్వాన్స్‌డ్ ప్రశ్నపత్రంలో తప్పులు ఉన్నాయని, భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్ష రాసే వారు పేపర్ మళ్లీ లీక్ అవుతుందని సవాల్ విసిరినా, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోనట్లుగా వ్యవహరించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల జంతర్ మంతర్ వద్ద చేసిన మహా ధర్నా కార్యక్రమం ప్రభుత్వానికి కనువిప్పు కావాలని చెప్పారు. సీబీఎస్ఈ 10వ ఉ 12వ తరగతి ఫలితాల్లో సైతం చాలా అవకతవకలు ఉన్నాయని, పేపర్లు దిద్దడంలో నిర్లక్ష్యం వహించి తప్పులు చేశారని ఆరోపించారు. ఆన్‌లైన్ పద్ధతిలో పేపర్లను దిద్దినప్పటికీ తప్పులు దొర్లడం అవమానకరమన్నారు.అభివృద్ధి పథంలో పయనిస్తున్న భారతదేశంలో విద్యా వ్యవస్థ కుప్పకూలడం విచారకరమని, ఇది మన అభివృద్ధిని సైతం ప్రభావితం చేస్తుందని వారు చెప్పారు.ప్రధానమంత్రి తక్షణమే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుండి తొలగించడమే కాకుండా, లోక్‌సభ సభ్యత్వాన్ని సైతం రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా జాతీయ స్థాయి పరీక్షలను సజావుగా నిర్వహించాలని హెచ్చరించారు.లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే జమీూజు, చీజుజు వంటి ప్రతిష్టాత్మక పరీక్షల పేపర్లు పదేపదే లీక్ అవుతుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు & కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు."

నీట్ ఫలితాలలో అవకతవకలు సీబీఎస్ఈ, జేఈఈ మెయిన్స్ పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఎన్ఎస్యుఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి వైద్యుల అంజన్ కుమార్ మరియు ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్వహణలో జరుగుతున్న పరీక్షల్లోనే పేపర్లు లీక్ అవడం దురదృష్టకరం. రాత్రింబవళ్లు కష్టపడి చదివే పేద, మధ్య తరగతి విద్యార్థుల కలలను ఈ లీకుల మాఫియా నాశనం చేస్తోంది. ఒక్కో లీకు వల్ల 20-25 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతోంది. తల్లిదండ్రులు లక్షలు ఖర్చు పెట్టి కోచింగ్‌లకు పంపితే, చివరికి పేపర్ లీక్ అయ్యి పరీక్ష రద్దవడం అన్యాయం" అని ఆయన మండిపడ్డారు.

డిమాండ్లు:

1. సిబిఎస్ఈ, నీట్, యుజిసి - ఎన్ఈటి వంటి అన్ని కేంద్ర పరీక్షల లీకులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.2. లీకులకు కారణమైన వ్యక్తులు, సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు వేయాలి.

3. బాధిత విద్యార్థులకు న్యాయం చేసేలా తిరిగి పరీక్ష నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి.4. భవిష్యత్తులో లీకులు జరగకుండా పరీక్షా విధానంలో పూర్తి పారదర్శకత, సాంకేతిక భద్రత ఏర్పాట్లు చేయాలి.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోందని అంజన్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, గుర్రం వాసు గౌడ్, రెహమాన్, రమేష్, విక్రమ్, ఎండి అయాన్, సిహెచ్ చేతన్ రెడ్డి, సోఫియాన్, అన్సారీ, అనిల్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లాలో ఆల్ఫోర్స్, ట్రినీటి,ఎస్ ఆర్, కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిబంధనలు పాటించడం లేదని వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం రోజున ఐ ఎస్ ఎస్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి డిఐఈఓ ఏవో సుధాకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మచ్చ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఆల్ ఫోర్స్, ట్రినిటీ,ఎస్ఆర్,కోట, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఇంటర్ బోర్డు నిబంధన పాటించకుండా కళాశాల నిర్వహణ చేస్తూ అడ్మిషన్ ఫీజుల పేరిట 5000 నుండి మొదలుకొని ఏసీ నానేసి క్యాంపస్లు అంటూ లక్షలాది రూపాయలు విద్యార్థుల నుండి ఫీజుల రూపేన వసూలు చేసి విద్యను అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫీజులే కాకుండా స్టడీమెటీరియల్, యూనిఫామ్,టీ షర్ట్స్ కూడా కళాశాల ఆవరణ అమ్ముతున్నారని కొన్ని కళాశాలలో తరగతులు ఒకచోట ఉంటే పరీక్ష ఫీజులు మరొక చోట కడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పీఆర్వోలు అడ్మిషన్ చేయించిన సమయంలో ఒక ఫీజు వసూలు చేస్తూ మళ్ళీ జాయిన్ అయిన తర్వాత ఇంకో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయా కళాశాలలో అదనపు ఫీజుల పేరిట డిపాజిట్ చేయాలని నిబంధనలు పెడుతున్నారని అల్ఫోర్స్,ట్రినిటీ, ఎస్ ఆర్, కోట,శ్రీ చైతన్య జూనియర్ కళాశాలపై వెంటనే విచారణ జరిపించాలని ఆయా కళాశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్ లపై పెట్టించి ఇంటర్ బోర్డు నిబంధన విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రమేష్ హెచ్చరించారు.

వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నునావత్ శ్రీనివాస్ నాయక్, నగర ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, సహాయ కార్యదర్శి బోయిని విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్






వెంకట్ స్వామికి జన్మదిన శుభాకాంక్షలు



రమేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## సద్ది తెచ్చుకుని స్థానికులతో కలిసి బువ్వ తింటూ టిఫిన్ బైఠక్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి





**జనసైన్యం సిటి**

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలం రేకొండ గ్రామ ఉన్నత పాఠశాలను సందర్శించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పాఠశాల ఆవరణలో "టిఫిన్ బైఠక్" నిర్వహించారు. అక్కడికి వచ్చిన గ్రామస్తులు, కార్యకర్తలంతా తమ వెంట సద్ది తెచ్చుకుని రాగా బండి సంజయ్ సైతం స్వయంగా ఇంటి నుండి తెచ్చుకున్న టిఫిన్ క్యారియన్ ఓపెన్ చేసి వారితో కలిసి అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా రేకొండ స్కూల్ తరగతులను శుభ్రం చేసే అంశంపై చర్చించారు. పేదల చదవుల నిలయమైన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుంటూ శుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని చెప్పారు. అందులో భాగంగా మోదీ పిలుపు మేరకు రాజకీయాలకు అతీతంగా స్కూల్ ను క్లీన్ చేయాలని కోరారు. ఈనెల 16న ప్రతి గ్రామంలో పిల్లలంతా బడిలో చేరాలంటూ... ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎంపీ అయ్యాక తాను సమాజసేవకే ప్రాధాన్యతనిస్తున్నానని వెల్లడించారు. ఈ సందర్భంగా స్కూల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు డైనింగ్ సౌకర్యం లేదని, పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల సమస్య ఉందని ఈ సందర్భంగా టీచర్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల డైనింగ్ కోసం రూ.5 లక్షల సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అట్లాగే ప్రాథమిక పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి, కుల సంఘాల భవన నిర్మాణానికి రూ.20 లక్షల సాయం చేస్తానని తెలిపారు. తొలి విడతగా రూ.10 లక్షలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్కూల్ లోని తరగతి గదులతోపాటు డైనింగ్ హాలును కూడా సందర్శించారు. స్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. టెన్త్ అత్యధిక మార్కులు సాధించిన రేకొండ స్కూల్ విద్యార్థులను అభినందించడంతోపాటు వారితో కలిసి ఫోటో దిగారు. ఈసారి కూడా ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థుందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటించారు. మోదీ పాలనా విజయాల బుక్ లెట్లను ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కు అందించారు. మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు ఈరోజు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని దాదాపు అన్ని గ్రామాల్లోని పాఠశాలల్లో బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి టిఫిన్ బైఠక్ నిర్వహించారు. ఎవరికి వారే తమ వెంట అల్పాహారం క్యారియర్ లను తెచ్చుకుని పాఠశాల ఆవరణలో కూర్చుని తిన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల తరగతులను పరిశీలించి... "స్వచ్ఛ పాఠశాల"లో భాగంగా వాటిని క్లీన్ చేసేందుకు తగిన కార్యాచరణను రూపొందించుకున్నారు. రేపు ఉదయం వారంతా తమ తమ గ్రామాల్లోని పాఠశాలలను శుభ్రం చేయనున్నారు. అందుకోసం సొంతంగా చీపురు, క్లాత్, బకెట్ ను కూడా వెంట తెచ్చుకోనున్నారు. మరోవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం "స్వచ్ఛ పాఠశాల"లో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. స్వయంగా చీపురు, క్లాత్, బకెట్ వెంట తెచ్చుకుని అక్కడికి వచ్చిన కార్యకర్తలు, స్థానికులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి తరగతి గదులను శుభ్రం చేయనున్నారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో కొంత మంది ప్రభావ శీలుర(ఇన్ ఫ్లూయన్సర్స్) ను కలిసి మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలకు సంబంధించిన పుస్తకాలను బండి సంజయ్ అందజేయనున్నారు.

# ఆటో ఎక్కిన "బండి"



**జనసైన్యం సిటి**

నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై వివరిస్తూ వివిధ వర్గాలను కలుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఆటో డ్రైవర్ ను కలిశారు. ఆటోలో ఎక్కి కాసేపు ప్రయాణించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గం రేకొండ గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రేకొండ ఆటో స్టాండ్ వద్ద ఆగారు. కరీంనగర్ వైపు వెళుతున్న ఆటోలో ఎక్కారు. దిలీప్ అనే ఆటో డ్రైవర్ ను పలకరిస్తూ... మోదీ 12 ఏళ్ల పాలన ఎట్లుందంటూ ఆరా తీశారు. "మోదీ గారు అనేక పథకాలను అమలు చేశారు. ఉచిత బియ్యం మోదీ ఇస్తున్నారు. ఉజ్వల గ్యాస్ ఇస్తున్నారు. గ్రామాలకు రోడ్లన్నీ మోదీ ప్రభుత్వం వేసినవే. జాతీయ రహదారుల పైసలన్నీ కేంద్రానివే. కరీంనగర్ జగిత్యాలకు నిధులు మంజూరు చేశారు. 12 లక్షల ఉద్యోగాలిచ్చారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున పైసలిస్తున్నారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయి"అని వివరించారు. "దేశంలో 4 వేల రోజులకుపైగా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రధాని మోదీ. ఆయన నిరంతరం పేదల కోసమే పనిచేస్తున్నారు. పేదల పాలిట దేవుడు నరేంద్రమోదీ. ఆటో డ్రైవర్ గా నువ్వు రోజు కనీసం వంద మందినైనా కలుస్తుంటావ్. రాజకీయాలకు అతీతంగా మోదీ ఈ దేశానికి చేస్తున్న మంచి పనులను చెప్పాలి. మోదీగారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుందాం"అని చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపైనా బండి సంజయ్ ఆరా తీశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల అసంత్రుప్తితో ఉన్నారంటూ ఆటో డ్రైవర్ బదులిచ్చారు. ఏ వర్గాలు ఎక్కువగా కోపంగా ఉన్నాయని అడిగితే "మా ఆటో ఎక్కే వాళ్లలో మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు"అని పేర్కొనడం గమనార్హం. మోదీ పాలనను ప్రస్తావించగా 'యువకులు, మహిళలంతా మోదీ పాలన బాగుందంటున్నారు. నేను కూడా మోదీ అభిమానినే"అని బదులివ్వడం విశేషం.



అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు



వర్మకు జన్మదిన శుభాకాంక్షలు



మారం రవి మమత దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

# కుట్టు మిషన్ - ఇంటింటి ఆత్మీయనేస్తం

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

(13 జూన్ "జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం" సందర్భంగా)

పూర్వకాలంలో నూలు వస్త్రాలను శ్రమించి చేతులతో



కుట్టుకునే సంస్కృతి నుంచి నేడు కుట్టు యంత్రం లేదా సీవింగ్ మిషన్ ఆవిష్కరణ తర్వాత అతి తక్కువ సమయం, శ్రమ వెచ్చించకుండానే అత్యంత సులభంగా, అందమైన రీతుల్లో వస్త్రాలు కుట్టుకోవడానికి మార్గం సుగమం అయ్యింది. నేడు ఇంటింటి మహిళల ఆత్మీయ నేస్తం అయ్యింది కుట్టు మిషన్. మహిళలకు ప్రతి మిత్రుడి వలె నిలుస్తూ, జీవనోపాధులను చూపుతోంది అద్భుత కుట్టు యంత్రం. నేడు వస్త్ర పరిశ్రమ కొత్త పుంతలు తొక్కడానికి నేడు కుట్టు మిషన్లు మానవ ప్రమేయ యంత్రాలు, ఎలక్ట్రానిక్, కంప్యూటరైజ్డ్, ఎలక్ట్రిక్ రూపాల్లో పలు సైజులు, ఆకృతుల్లో కనిపిస్తున్నాయి. కుట్టు మిషన్ల రాకతో టైలరింగ్ వృత్తితో పాటు అసంఖ్యాక మహిళలు ఆర్డర్లు తీసుకొని ఇంటి నుంచే బట్టలు కుడుతూ తమ తమ జీవనోపాధులను పొందడం జరుగుతున్నది.

**జాతీయ కుట్టు మిషన్ దినం:**

కుట్టు మిషన్ ప్రాధాన్యాన్ని గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 13 జూన్‌న "జాతీయ కుట్టు మిషన్ దినం" లేదా "నేషనల్ సీవింగ్ మిషన్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. కుట్టు మిషన్ ఆవిష్కరణ మానవాళి నిత్య జీవితంలో, జీవనశైలిలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. ఫ్యాషన్ ప్రపంచానికి ఇది ఓ అద్భుత వరంగా మారింది. పెద్ద ఎత్తున వస్త్రాలను తయారు చేయడం, ఫ్యాషన్ లోకంలో అసంఖ్యాక డిజైన్లను పరిచయం చేయడం, వస్త్ర పరిశ్రమ రూపురేఖల్ని మార్చి వేయడం కొనసాగుతోంది. నేడు టైలరింగ్ వృత్తులు, ఫ్యాషన్ డిజైనర్లు, సాధారణ మహిళలు, అభిరుచి కలిగిన వ్యక్తులు కుట్టు మిషన్ ప్రాధాన్యాలను గుర్తించి దాని ప్రచారానికి ఎనలేని కృషి చేస్తున్నారు. జాతీయ కుట్టు మిషన్ దినం వేదికగా కుట్టు మిషన్ ప్రదర్శనలు, కుట్టు మిషన్ పని తీరు పట్ల అవగాహన, కుట్టు మిషన్ సహాయంతో తయారు చేసిన పలు రకాల వస్త్ర డిజైన్ల ప్రదర్శనలు, ప్రఖ్యాత టైలర్లను సన్మానించడం, కుట్టు మిషన్లలో వచ్చిన ఆధునిక సాంకేతిక మార్పులు లాంటివి అవగాహన చేసుకోవచ్చు.

**కుట్టు మిషన్ పుట్టుక :**

కుట్టు మిషన్ చరిత్ర 150 ఏండ్ల క్రితమే ప్రారంభమైంది. 13 జూన్ 1829 రోజున ఫ్రెంచ్ టేలర్ "బార్థలెమి టిమ్మోనియర్" కృషితో కుట్టు యంత్రం కనుగొనబడింది. అంతకు పూర్వం పలు ప్రయత్నాలు జరిగిన విషయం కూడా జరగడం జరిగింది. 10 సెప్టెంబర్ 1847న అమెరికన్ "ఇలియాస్ హోవె" తొలిసారి కుట్టు మిషన్‌ను పేటెంట్ చేసారు. 1851లో "ఐజాక్ సింగర్" అను శాస్త్రవేత్త అత్యాధునిక కుట్టు యంత్రం రూపొందించి వాణిజ్యపరంగా ఉత్పత్తి చేయడం జరిగింది. కుట్టు మిషన్ తయారీలో తమ మేధస్సును వెచ్చించిన పలువురు ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం మన కనీస బాధ్యత అవుతుంది.

నేడు వస్త్ర పరిశ్రమ పెద్ద ఎత్తున పెరగడానికి పునాదిగా నాటి, నేటి కుట్టు మిషన్ నిలుస్తున్నది. నేడు కుట్టు మిషన్ సామాన్యుల ఇంటిలో ఒక అవిభాజ్య భాగం అయ్యింది. మహిళలు తమ ఇంటి వస్త్రాలను, జీవనోపాధిగా ఇతరుల వస్త్రాలను కుట్టడానికి మన కుట్టు మిషన్ దోహదపడుతున్నది. మనకు వస్త్రాలను కుట్టి, మన అందాన్ని ఇనుమడింపజేస్తున్న టైలర్స్‌కు కృతజ్ఞతలు తెలుపుదాం. కుట్టు మిషన్ల ప్రదర్శనలకు వెళ్లి పలు రకాల కుట్టు యంత్రాలను చూసి వద్దాం.

# ఆసిఫాబాద్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమ్మేళనం

జనసైన్యం సిటి



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం, సభ్యత్వ నమోదు, SIR శిక్షణ తరగతుల సమావేశం ఘనంగా జరిగింది. నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ లినారదాసు లక్ష్మణ్ రావు , మంచిర్యాల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా నారదాసు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. "డిజిటల్ నమోదు వల్ల సభ్యుడి పూర్తి వివరాలు సులభంగా తెలుసుకునే వీలుంటుంది. దీని కోసం ప్రత్యేకంగా ఒక యాప్‌ను రూపొందించాం. ఈ యాప్‌లో జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిల వారీగా వివరాలతో పాటు సభ్యుల బ్లడ్ గ్రూప్, పూర్తి చిరునామా కూడా నమోదు చేస్తాం" అని వివరించారు."గతంలో పుస్తకాల ద్వారా సభ్యత్వ నమోదు జరిగేది. దానివల్ల తప్పుడు నమోదులు జరిగేవి. అందుకే అధినేత కేసీఆర్ గారు ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేయాలని నిర్ణయించారు" అని ఆయన అన్నారు.ప్రజాప్రతినిధులు వారి కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, యువత, మహిళలందరితో సభ్యత్వ నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు తెలిసిన వారిని మాత్రమే సభ్యులుగా చేర్చుకోవాలని స్పష్టం చేశారు. ౹౫×= కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ.. "నిజమైన ఓటర్లు, మరణించిన వారు, వలస వెళ్లిన వారిని గుర్తించి ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేసి, పక్కా ఓటర్ల జాబితాను రూపొందించడమే SIR ముఖ్య ఉద్దేశం" అని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతోందని, ఆ ప్రభుత్వ వైఫల్యాలను, నెరవేర్చని హామీలను ప్రజల్లో ఎండగడుతూ పూర్తిస్థాయిలో పోరాడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు నారదాసు లక్ష్మణ్ రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, బూత్ లెవెల్ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాల్కాపూర్,లక్షిపురంలో మనబడి - మన బాధ్యత' కార్యక్రమం

జనసైన్యం సిటి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు "మనబడి - మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రామంలో మాల్కాపూర్,లక్షిపురం ( 16 వ డివిజన్ ) "టిఫిన్ బైఠక్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంఛార్జ్ పల్లె శ్రీనివాస్ , గిత్త ప్రసాద్ , ఆకుల శ్రావణ్(బీూూ2) ,బండారి ఆంజనేయులు ,దేవునూరి శ్రీనివాస్ ,గంట శ్రీమాన్ ,లంక ప్రవీణ్, గొల్లపెల్లి బన్నీ ,పల్లె రిత్విక్ ,పల్లె విశ్వంత్ మరియు భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు.



## కౌమార యువతలో జీవన నైపుణ్యాలను పెంపొందించాలి




**జనసైన్యం సిటి**

యువభారతంలోని అతి ముఖ్యమైన విభాగం అయిన కౌమార యువతలో సరైన ఆధునిక జీవన నైపుణ్యాలు పెంపొందిస్తేనే రేపటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభిస్తుందని లయన్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీన్ ఏజ్ యువత శరీరంలో వచ్చే హార్మోనల్ మార్పులకు అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో మార్గదర్శనం చేయడానికి లయన్స్ క్వెస్ట్ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కౌమార యువత వ్యక్తిగత శారీరక, మానసిక, భావోద్వేగ సమతుల్యత సాధించేందుకు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్వెస్ట్ శిక్షణను ఏర్పాటు చేసేతున్నామని తెలిపుతూ ఈ టీచర్ల శిక్షణ తరగతులను ప్రారంభించారు. విశిష్ట అతిథిగా హాజరైన లయన్ ఎం భద్రేశం మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల చుట్టు తిరుగుతున్న నేటి విద్యావిధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడం లేదని తెలిపారు. మన పునాదులను నేటి టీన్స్‌కు పరిచయం చేయాల్సిన అవసరముందన్నారు. సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ లయన్ పి ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారు చేసిన అంశాలతో కూడిన శిక్షణ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. చైర్మన్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టు సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందని, దీని ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. సభాధ్యక్షత వహించిన లయన్ పి ప్రవీణ్ మాట్లాడుతూ 5 లక్షల రూపాయలు వెచ్చించి చేస్తున్న లయన్స్ క్వెస్ట్ టీచర్ల శిక్షణకు ఈ పాఠశాల అర్హత సాధించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం మహేందర్, జిఎల్‌టీ కోఆర్డినేటర్ ఈ రమేష్, రీజియన్ చైర్మన్ లయన్ వి జగదీశ్వర చారి, కార్యదర్శి లయన్ జి చంద్ర శేఖర్, కోశాధికారి లయన్ పి సురెందర్, లయన్ ఎన్ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ 2–రోజుల శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రేనర్ కె రేణుక, పాఠశాల ప్రిన్సిపల్ ప్రియదర్శిని, విజన్ స్కూల్ ఉపాధ్యాయులు ఐదుగురు, సెయింట్ జార్జ్ పాఠశాలకు చెందిన 24 టీచర్స్, 05 గురు ప్యారడైజ్ శిక్షణలో ఎంపికైన విలువైన సమయాన్ని వెచ్చించడం జరిగింది.

## ఇల్లంతకుంట ప్రభుత్వ పాఠశాలలో టిఫిన్ బైటక్ కార్యక్రమం



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన టిఫిన్ బైటక్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యదర్శి అడిచెర్ల. రాజు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు 12 సంవత్సరాల పాలన సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి పిలుపు మేరకు రేపటి స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో టిపిన్ బైటక్ నిర్వహించి నాయకులు, కార్యకర్తలతో కలసి చెయ్యడం అల్పాహారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రావు పల్లె ఉప సర్పంచి అనగోని అవినాష్, తిప్పారపు శ్రావణ్, మ్యాకల మల్లేశం, చిమ్మనగొట్టు శ్రీనివాస్, పున్ని సంపత్, లంకోజ్ చంద్రం, కొనబోయిన బాలరాజు, అకేం నాగారాజు, కొనబోయిన పరుశురాం, అవినాష్, ప్రశాంత్, నాగరాజు, పరశురాములు, హరీష్, అజయ్, వినయ్, కనకయ్య, మధు, సంతు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## జనగామ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్ నియామకం


**జనసైన్యం సిటి**



కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని జనగామ జిల్లా జాతీయ సేవా పథకం (NSS) జిల్లా ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ వస్కుల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ఉత్తర్వులు జారీ చేస్తూ, నియామక పత్రాన్ని అందజేశారు.డాక్టర్ వస్కుల శ్రీనివాస్ ప్రస్తుతం జనగామ ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్–475 రాష్ట్ర అధ్యక్షులుగా అలాగే కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. వారి సేవలను గుర్తించి విశ్వవిద్యాలయం ఈ నూతన బాధ్యతలను అప్పగించింది.కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ శ్రీనివాస్

జనగామ జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను సకాలంలో నిర్వహించడానికి, ప్రత్యేక శిబిరాల పర్యవేక్షణకు మరియు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవకాశం కల్పించినందుకు కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ గారికి డాక్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా ప్రోగ్రాం అధికారిగా నియమితులైన డాక్టర్ వస్కుల శ్రీనివాస్‌ను వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ (TGJLA-475) సంఘ నాయకులు, కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి ,చీఫ్ యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్ మరిపల్ల రవిప్రసాద్ మరియు సహచర అధ్యాపకులు కలిసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

# ‘బ్లూ ఎకానమీ’తో దేశ సుస్థిరాభివృద్ధి



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

2030 నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా ‘బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ)’ దోహదపడాలని భారత ప్రభుత్వ ‘సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ’ లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో ‘గుంటర్ పౌలీ’ రచించిన ‘ది బ్లూ ఎకానమీ: 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్’ అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీరప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50 శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను “నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్”గా పిలుస్తారు.

**బ్లూ ఎకానమీ అనగా....:**

దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్ని ‘నీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ’ అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి “బ్లూ ఎకానమీ“ దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి.

**బ్లూ ఎకానమీ అవసరం....: ‘**

ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా ‘సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు’ అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపీలో 3-5 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను ‘సన్‌రైజ్ సెక్టార్’గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు.

**బ్లూ ఎకానమీని ప్రభావితం చేసే అంశాలు:**

చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏట సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షల మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బ తింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం.

**భారత్‌లో నీలి విప్లవం:**

భారత ప్రభుత్వం ‘నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్’ పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి ‘నీలి కాంతి మిషన్’ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని ‘నీలి విప్లవం’ పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏట గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం. నీలి విప్లవ ఫలితంగా మత్స్య, ఆక్వాకల్చర్ పరిశ్రమలు విస్తరించడం జరుగుతూ పేదరిక నిర్మూలనకు దారులు పడుతున్నాయి. నేడు ఇండియాలో 4.7 మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి జరుగుతూ, ప్రతి ఏట 14.8 శాతం వృద్ధిని రికార్డు చేస్తున్నది. ప్రపంచ దేశాల్లో మత్స్య పరిశ్రమలో ఇండియా 2వ స్థానంలో నిలుస్తూ 47,000 కోట్ల రూపాయల ఎగుమతులను నమోదు చేస్తున్నది.

**ఇండియాలో నీలి విప్లవ ప్రాధాన్యత:**

సముద్ర వనరులు భారత జిడిపీలో 4 శాతం వాటాను కలిగి ఉన్నాయి. భారత ఉప ఖండానికి 9 రాష్ట్రాల్లో 7,516 కిమీ సముద్ర తీరప్రాంతం ఉండగా, 12 భారీ పోర్టులు, 200లకు పైగా మైనర్ పోర్టులు ఉన్నాయి. భారత దేశానికి 80 శాతం చమురు సముద్ర ఉపరితల రవాణా ద్వారా మాత్రమే జరగడం గమనార్హం. సాగర వనరుల వినియోగ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడిలో 5 రెట్ల లాభాలు వస్తాయని పరిశోధన ఫలితాలు వివరిస్తున్నాయి. ‘లైఫ్ బిలో వాటర్’ అనే 14వ అంశాన్ని ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా తీసుకోవడం జరిగింది. సముద్ర తీరాల్లో పవన శక్తి ఉత్పత్తి, అలల శక్తి ఉత్పత్తి లాంటి పునరుత్పత్తి చేయగల శక్తి కేంద్రాలుగా మహా సముద్రాలు మానవాళికి సహజంగానే అందుబాటులో ఉన్నాయి. భారతంలో సముద్ర జల వనరులతో లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతూ జీవన ప్రమాణాలను పెంచుకుంటున్నారు. పేదరిక నిర్మూలనలో సముద్ర వనరులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నాయి.

**బ్లూ ఎకానమీని పెంచే మార్గాలు:**

‘డీప్ సీ మిషన్’ ద్వారా సముద్ర వనరుల సులభ వినియోగానికి నూతన టెక్నాలజీలను రూపొందించడం జరుగుతున్నది. 2020 నుంచి నార్వేతో కలిసిన భారతం సుస్థిర బ్లూ ఎకానమీకి బాటలు వేస్తున్నది. ‘సాగర్మలా ప్రాజెక్ట్-2015’ వేదికగా పోర్టుల టెక్నాలజీలో ఆధునిక మార్పులను చేయడం జరుగుతున్నది. సముద్ర వనరుల వినియోగానికి ‘ఓ-స్మార్ట్’ అనే పథకాన్ని ప్రవేశ పెట్టారు. సముద్ర తీర జనాభా జీవన ప్రమాణాలు పెంచడానికి తీర ప్రాంతాలతో పాటు సముద్రాలను ‘ఇంటిగ్రేటెడ్ కోస్టల్ జోన్ మేనేజ్‌మెంట్’ స్థాపించడం జరిగింది. ‘బ్లూ గ్రోత్ ఇనిషియేట్వ్’లో భాగంగా ‘నేషనల్ ఫిషరీస్ పాలసీ’ తేవడం మనకు తెలుసు. 2025 నాటికి భారతంలో 10 మిలియన్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని అంచనా వేస్తూ వడివడిగా అడుగులు పడుతున్నాయి.

పర్యావరణ పరిరక్షణకు లోబడి సముద్రాలను, తీరప్రాంతాలను మానవాళి సంక్షేమానికి వాడుకోవడం, సముద్ర వనరుల వినియోగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలను వాడడం, దేశ భద్రతకు సముద్రాలను వాడుకోవడం, దేశ ఆర్థికాభివృద్ధిలో సముద్ర వనరులను భాగం చేయడం, ఉపరితల రవాణా రంగాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు సముద్ర జలాల కాలుష్యాన్ని కట్టడి చేయడం భవిష్యత్తులో వేగంగా జరగాలి. కోస్టల్ ఎకనమిక్ జోన్లను బలోపేతం చేయడం, నూతన జోన్లకు రూపకల్పన చేయడం నిరంతరం జరగాలి. అంతర్జాతీయ సమన్వయంతో పర్యావరణ హిత పరిధిలో సముద్ర సంబంధ వనరులను సద్వినియోగం చేసుకుంటూ పోషకాహార భద్రత, ఉద్యోగ కల్పన, పేదరిక నిర్మూలన, వాతావరణ ప్రతికూల మార్పులను ప్రతిఘటించడం, జీవన ప్రమాణాలను పెంచడం లాంటి సుస్థిర ప్రయోజనాలతో విశ్వ మానవాళి ముందడుగు వేయాలని కోరుకుందాం.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## రన్నింగ్ కాలమ్



పాఠాలుగా పెడతారట
పండితుల ప్రవచనాలు
మారిపోతాయా మరి
సైన్స్ చెప్పే నిర్వచనాలు

మానవతా విలువలు
అంశాలుగా ఐతే ఓకే
మూఢనమ్మకాలు పెంచి
పోషించేవైతే కైసే రోకే

-పెనుగొండ బసవేశ్వర్..

## భారతీయ నావికులను బలిగొన్న అమెరికా - సీసీజీజీఓఓ తీవ్ర ఖండన

**జనసైన్యం సిటి**



అమెరికా సైనిక దళాలు ఒమన్ తీరం వద్ద ఉన్న 'సెట్టిబెల్లో' చమురు నౌకపై చేసిన క్షిపణి దాడిలో ముగ్గురు నిర్దోషి భారతీయ నావికులు చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ (44), డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ (23) ఇంజన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా దారుణంగా ప్రాణాలు కోల్పోయారు.భారత నావికులున్న నౌకలపై అమెరికా దళాలు చేసిన దాడులను సీసీజీజీఓఓ తీవ్రంగా ఖండించింది. వీటిపై స్వతంత్ర అంతర్జాతీయ దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. సంఘర్షణ ప్రాంతాల్లో పనిచేస్తున్న భారతీయ నావికుల భద్రతను నిర్ధారించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, వాణిజ్య నౌకలకు పటిష్టమైన నావికాదళ రక్షణ, అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీసీజీజీఓఓ జాతీయ చైర్మన్ వి.కృష్ణ మోహన్ డిమాండ్ చేశారు.సంబంధిత ప్రభుత్వ సంస్థలు, నౌకా యజమానులు, అలాగే నావికుల సంఘాలతో శాశ్వత సంక్షోభ నిర్వహణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ దాడిలో చనిపోయిన నావికా సిబ్బంది కుటుంబాలకు పరిహారం, బీమా మొత్తాన్ని సకాలంలో అందించి, వారిపై ఆధారపడిన వారికి శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో పనిచేస్తున్న నావికులకు తప్పనిసరి యుద్ధ ప్రమాద భత్యం, మెరుగైన బీమా కవరేజీని అందించాలన్నారు. నౌక యజమానులు ఇరాన్ చమురు రవాణా చేయడం లేదని స్పష్టం చేశారని తెలిపారు. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధోన్మాదాన్ని ప్రధాని నిరసించాలని, ప్రపంచ శాంతికి కృషి చేయాలని కోరారు. భారతీయ నావికుల రక్తం వృథా కాకూడదని, నరమేధానికి నిరసనగా అమెరికా గుత్తాధిపత్య వస్తువులను, సర్వీసులను ప్రజలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అమెరికా సైన్య దాడిలో బలైన విశాఖపట్నం వాసి పట్నాల సురేష్ తదితరుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ సముద్రయాన సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని వి.కృష్ణ మోహన్ డిమాండ్ చేశారు.

## దుబాయిలో 'బుర్జీల్' ప్రతినిధులను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జనసైన్యం సిటి**

ఇటీవల దుబాయిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు కార్మికులు, గాయపడిన తొమ్మిది మందికి 10 లక్షల దిర్హాంలు (రూ. 2.60 కోట్లు) మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ కి చెందిన బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త, బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, ఆయన కంపెనీ ప్రతినిధులు ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డా. పంకజ్ కుమార్ భట్ లను శుక్రవారం దుబాయిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, ద్యాగతి మహిపాల్ యాదవ్, సుతారి సత్యనారాయణ, కోరెపు మల్లేష్, ముత్యం శంకర్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం, డా. షంషీర్ వయలిల్ తో సహా 'బుర్జీల్' ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. సీఎం ఏ. రేవంత్ రెడ్డి సమక్షంలో మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేద్దామని ప్రతిపాదించారు. ప్రమాదంలో మృతిచెందిన ఏడుగురిలో, ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారున్నారు. ఒక్కొక్కరికి లక్ష దిర్హాంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అందనున్నది. గాయపడిన తొమ్మిది మందికి వైద్య చికిత్స, పునరావాసం, ప్రభావిత కుటుంబాల పిల్లల విద్య కోసం కూడా సహాయం చేస్తారు. అంతకు ముందు రోజు ఎమ్మెల్యే దుబాయి లోని భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించి కాన్సులేట్ అధికారులను కలుసుకున్నారు. మృతదేహాల తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని రాషేద్ ఆసుపత్రిలో పరామర్శించారు. కాగా ఎమ్మెల్యే పర్యటనను దుబాయి లోని సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణ, హైదరాబాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి లు సమన్వయం చేశారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు పారమిత విద్యార్థులు

**జనసైన్యం సిటి**



స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె. విశిష్ట మరియు 8వ తరగతి చదువుతున్న ఎ. నిహారిక 5 వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల బాక్సింగ్ పోటీలలో పాల్గొంటున్నారని ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.

ఇటీవల కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలోజిల్లా బాక్సింగ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినఉమ్మడి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె. విశిష్ట 64-67 కేజీలు విభాగంలో 8 వ తరగతి చదువుతున్న విజ్ఞాన నిహారిక 46-49 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబరచి 13.06.2026 రోజున హైదరాబాద్ నగరంలోని ఆలె నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో తెలంగాణ బాక్సింగ్ చాంపియన్ షిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీ ల లో పాల్గొంటున్న విద్యార్థులను మరియు బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ ను ప్రత్యేకంగా అభినందించారు, మరియు పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్ సమన్వయకర్త శ్రీనాథ్ లు అభినంధించారు .

## ఫీజుల దోపిడీ చేసే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జనసైన్యం సిటి**



సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీకి పాల్పడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతే అటువంటి విద్యాసంస్థలపై జిల్లా యంత్రాంగం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ జిల్లా విద్యాధికారిని కోరారు.. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని కోరుతూ శుక్రవారం రోజున ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)వి.శాస్త్రి గారికివినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జేరిపోతుల జనార్దన్ మాట్లాడుతూ, విద్య అందరికీ హక్కు అయినప్పటికీ జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు దానిని లాభాల వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల జేబులు ఖాళీ చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు నియంత్రణ నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, ఇష్టారాజ్యంగా వేలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు.పాఠశాలల్లో ప్రవేశాల సమయంలో అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజులు, అభివృద్ధి నిధులు, రవాణా చార్జీలు, ఇతర పేర్లతో అధిక మొత్తాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నారని అన్నారు.అంతేకాకుండా యాజమాన్యాలే నిర్దేశించిన దుకాణాల నుండి పుస్తకాలు, నోట్‌బుక్స్,యూనిఫాంలు కొనుగోలు చేయాలని బలవంతం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.. కేవలం నర్సరీ విద్యార్థికి సుమారు నాలుగువేల రూపాయల పుస్తకాలను అంటగట్టి తీవ్ర దోపిడీ చేస్తున్నారని పాఠ్యపుస్తకాలు యూనిఫాం నోటుబుక్కులను స్కూళ్లలో అమ్మకూడదని జిల్లా వ్యాప్తంగా డీఈఓ గారు సర్కులర్ జారీ చేయాలన్నారు..జిల్లాలో ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు, అవసరమైన మౌలిక సదుపాయాలు లేకుండానే కొన్ని విద్యాసంస్థలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, అలాంటి విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలకు, భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారే విధంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను గుర్తించి వాటి అనుమతులను రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వ ఉత్తర్వులను, విద్యాశాఖ మార్గదర్శకాలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న సంస్థలపై భారీ జరిమానాలు విధించాలని, ప్రతి విద్యాసంస్థలో ఫీజుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్న కార్పొరేట్ విద్యా మాఫియాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు,తల్లిదండ్రుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలమైతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు,విద్యాశాఖ కార్యాలయాల ముట్టడిలాంటి పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు...ఈ మేరకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేశారు..

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేష్, నాయకులు మహేష్,శంకర్, రఘు తదితరులు పాల్గొన్నారు...

## అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్న నగర మేయర్

**జనసైన్యం సిటి**



కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా 1వ డివిజన్ అరెపల్లిలో మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనుల ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన రహదారి, డ్రైనేజీ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అనంతరం 26వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధుల నుండి చేపట్టనున్న పూడికతీత (Silt Removal) పనులను ప్రారంభించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగు కాలువల్లో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా పూడికతీత పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్ ౹ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ , 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ , కార్పొరేటర్ బండారి వేణు , కో-ఆప్షన్ సభ్యులు చిగిరి వెంకటమ్మ , సరిల్ల ప్రసాద్ , కొంపల్లి రమణ్ , మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కేంద్రం నుంచి అధిక నిధులు ఇప్పించాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



**జనసైన్యం సిటి**
కరీంనగర్ ఎంపీగా ప్రభుత్వ విద్యపై ఏనాడు పార్లమెంట్ లో మాట్లాడని బండి సంజయ్ నేడు మోడీ 12 ఏళ్ల పాలన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలను స్వచ్ఛతగా పరిశుభ్రంగా ఉంచాలంటూ రెండు రోజులు హడావుడి చేయడం రాజకీయ ప్రచారం కొరకేనని, బండి సంజయ్ కి ప్రభుత్వ విద్య పై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇప్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రతిరోజు స్వచ్ఛతగా-పరిశుభ్రంగా ఉండాలంటే కేంద్ర బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు ఇప్పియాలని ,మోడీ 12ఏళ్ల పాలనలో ప్రతి బడ్జెట్ లో విద్య రంగానికి తక్కువ నిధులిచ్చి విద్యారంగాన్ని విస్మరిస్తే ఎందుకు బండి సంజయ్ పార్లమెంట్ లో మాట్లాడలేదని ప్రశ్నించారు. పాఠశాలల్లో 9 ,10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పూర్తి నిధులను కేంద్రం నుంచి ఇప్పియాలని, పీఎంశ్రీ నిధులతో ప్రభుత్వ పాఠశాలలను మండలానికి ఒకటి కాకుండా ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో నిధులు తెప్పించే అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో సోలార్ ఏర్పాటు చేయించాలని, డిజిటల్ విద్య అవసరమైన కంప్యూటర్లు, లైబ్రరీలు మరియు సైన్స్ ల్యాబ్‌లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కి తెలంగాణ విభజన హామీల ప్రకారం రావలసిన ఐఐఐటి ఇంకా పెండింగ్ లోనే ఉందని, సైన్స్ సెంటర్ మంజూరైన ఎందుకు పనులు ప్రారంభించలేదని, పార్లమెంట్ పరిధిలోని నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఒక పరిశ్రమా నైనా, ఒక పరిశోధన కేంద్రమైన కేంద్రం ఎందుకు తీసుకురాలేదని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలో ప్రభుత్వ విద్య అభివృద్ధి చేసేందుకు అధిక నిధులు తీసుకువచ్చి కేంద్రం నుండి ఉన్నత విద్యాసంస్థలను కరీంనగర్ లో ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.

## చిట్‌ఫండ్ కంపెనీల అమానుష విధానాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఫిర్యాదు చేసిన న్యాయవాది ఎ.వి. రమణ



**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లాలో కొన్ని చిట్‌ఫండ్ కంపెనీలు, ముఖ్యంగా కపిల్ చిట్ ఫండ్స్, మార్గదర్శి చిట్ ఫండ్స్ తదితర సంస్థలు అమలు పిటిషన్లు (Execution Petitions - EPs) విషయంలో చట్టబద్ధమైన విధానాలను పూర్తిగా పాటించడం లేదని ఆరోపిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది ఎ.వి. రమణ తెలిపారు.అనేక సందర్భాల్లో చందాదారులకు (Subscribers), ష్యూరిటీలకు (Sureties) సరైన విధంగా నోటీసులు అందజేయకుండా, వారికి తమ వాదనలు వినిపించే అవకాశం కల్పించకుండా ఈపీ ఆదేశాలు, వారెంట్లు పొందుతున్నారనే అంశాన్ని తన ఫిర్యాదులో ప్రస్తావించినట్లు తెలిపారు.నోటీసుల సక్రమ సర్వీస్ లేకుండానే తీసుకునే ఇటువంటి చర్యలు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని, దీనివల్ల అమాయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో చిట్‌ఫండ్ కంపెనీలు దాఖలు చేస్తున్న అమలు పిటిషన్లలో నోటీసుల జారీ, సర్వీస్ విధానం, వారెంట్ల జారీ ప్రక్రియపై సమగ్ర విచారణ నిర్వహించి, చట్టబద్ధమైన విధానాలు కచ్చితంగా అమలయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కోరినట్లు తెలిపారు.అంతేకాకుండా, నోటీసులు సక్రమంగా జారీ అయ్యాయా లేదా అనే అంశంపై తగిన పరిశీలన లేకుండానే బలవంతపు చర్యలు చేపట్టడం వల్ల సాధారణ ప్రజలు నష్టపోతున్నారని, ఈ అంశంపై న్యాయవ్యవస్థ ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ప్రజల హక్కుల పరిరక్షణ, సహజ న్యాయ సూత్రాల పరిరక్షణ మరియు న్యాయ ప్రక్రియలపై ప్రజలకు విశ్వాసం పెంపొందించడమే ఈ ఫిర్యాదు యొక్క ప్రధాన ఉద్దేశమని న్యాయవాది ఎ.వి. రమణ తెలిపారు.

## మున్సిపల్ పనుల్లో అవినీతి జరుగుతున్న పట్టించుకోని కమిషనర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.




**జనసైన్యం సిటి**
కరీంనగర్ నగరంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేసిన పనులకే మళ్లీ టెండర్లకు పిలిచి డబ్బులు గుంజాలని చూసిన కాంట్రాక్టర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులపై చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్షించాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్సులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలో జరిగే అభివృద్ధి పనుల్లో గతంలో చేసిన పనులను సాధారణ నిధులతో చేసి మళ్లీ యూడిఎఫ్ పనులలో చేర్చడం చూస్తుంటే కరీంనగర్ నగరపాలక సంస్థలొ ఎంత అవినీతి జరుగుతుందో అర్థమవుతుందన్నారు. చేసిన పనికి మళ్లీ టెండర్లు వేసి ప్రజాధనాన్ని దొబ్బాలని చూసిన కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారి కరీంనగర్ కమిషనర్ గా ఉండి ఇంత అవినీతి జరుగుతుండడం సిగ్గుచేటు అయిన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణంగా టెండర్లు పిలిచిన పనులకు పని ప్రారంభ సూచిక ఇంటి నెంబర్ను వాడతారని తాజాగా రిపీట్ అయిన పనుల్లో ఇంటి నెంబర్లను ముందు నుంచి వెనక్కి లేదా కాస్త ముందుకు జరిపి అటు ఇటుగా మార్చి టెండర్లు పిలిచారని వాస్తవానికి ఇండియన్ రోడ్ కాంగ్రెస్ నిబంధనల ప్రకారం ఒక సిసి రోడ్డు సీసీ డ్రైనేజీ జీవితకాలం 15 నుండి 20 సంవత్సరాలుగా ఉంటుందని కానీ దాదాపుగా రెండు మూడేళ్ల కిందనే వేసినా రోడ్లను తాజాగా యూటీఎఫ్ నిధులతో చేపట్టడం అవినీతికి పరాకాష్ట అని ప్రభుత్వం చొరవ తీసుకొని నగరంలో జరిగిన పనులపై విచారణ జరిపితే ఇలాంటి రిపీటేడ్ వర్క్స్ అనేకంగా ఉంటాయని ఇంత అవినీతి జరుగుతుంటే కమిషనర్ ఏమి చేస్తున్నట్లు అని వారు విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ నగర పాలక సంస్థలో జరిగిన పనులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కమీషనర్ అధికారులు కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు,న్యా లపట్ల రాజులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఈ అవినీతిపై ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

## పాఠశాల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలి



అదనపు కలెక్టర్ డా. అశ్వని తానాజీ వాకడే

**జనసైన్యం సిటి**
కరీంనగర్ జిల్లా అదనపు పాలనాధికారి డాక్టర్ అశ్వని తానాజీ వాకడే ఐఏఎస్ పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఎలగందల్, కొత్తపల్లి మండలంలోని విద్యాసంస్థలను సందర్శించి మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎలగందల్ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, కేజీబీవీ మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన ఆమె, అక్కడ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భవనాల మరమ్మతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.పరిశీలనలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని వసతులతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను సన్నద్ధం చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్ , ప్లానింగ్ సమన్వయాధికారి మిలుకూరి శ్రీనివాస్ , కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మ ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## మన బడి - మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల ఏర్పాట్లను పరిశీలించిన నగర మేయర్




**జనసైన్యం సిటి**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 2వ డివిజన్ తీగలగుట్టపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించనున్న "మన బడి - మన బాధ్యత, స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమ ఏర్పాట్లను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన టిఫిన్ బైఠక్‌లో డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రత, పారిశుధ్య ఏర్పాట్లను సమీక్షించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి, విద్యాభివృద్ధికి ఎంతో అవసరమని మేయర్ పేర్కొన్నారు.రేపు నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలు, డివిజన్ అభివృద్ధి అంశాలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.3. బాధిత విద్యార్థులకు న్యాయం చేసేలా తిరిగి పరీక్ష నిర్వహణకు అయ్యే పూర్తి ఖర్చును కేంద్ర ప్రభుత్వమే భరించాలి.4. భవిష్యత్తులో లీకులు జరగకుండా పరీక్షా విధానంలో పూర్తి పారదర్శకత, సాంకేతిక భద్రత ఏర్పాట్లు చేయాలి.కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోందని అంజన్ కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతలదినోత్సవం




**జనసైన్యం సిటి**
ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా, కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల, కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు మెడికోస్ బ్లడ్ డోనర్ క్లబ్ సహకారంతో జూన్ 12న కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది.కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. తఖియుద్దీన్ ఖాన్ మరియు కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. జి. వీరారెడ్డి స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించి, నిర్వాహకులు మరియు దాతల కృషిని అభినందించారు. ఈ శిబిరంలో డా. తఖియుద్దీన్ ఖాన్ స్వయంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా అధ్యాపక బృంద సభ్యులు డా. రవి ప్రవీణ్ రెడ్డి, డా. జె. సురేష్ మరియు డా. భావేష్ కూడా రక్తదానం చేశారు.విద్యార్థులు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది మరియు స్వచ్ఛంద కార్యకర్తలు ఈ శిబిరంలో చురుకుగా పాల్గొని, సామాజిక బాధ్యత మరియు సమాజ సేవ పట్ల తమ నిబద్ధతను ప్రదర్శించారు.
శిబిరం సందర్భంగా మొత్తం 34 యూనిట్ల రక్తం సేకరించబడింది. దాతలలో ఆరుగురు మహిళలు ఉండగా, వారి సహకారాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. సేకరించిన ఈ రక్తం బ్లడ్ బ్యాంక్ నిల్వలను బలోపేతం చేయడానికి మరియు రక్తమార్పిడి సేవలు అవసరమైన రోగులకు సహాయపడటానికి ఉపయోగపడుతుంది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితులు, శస్త్రచికిత్సలు మరియు ప్రాణరక్షక చికిత్సల కోసం సురక్షితమైన రక్తం లభ్యతను నిర్ధారించడంలో క్రమం తప్పని స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ సహకారం మరియు తోడ్పాటు అందించిన దాతలు, వాలంటీర్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు మరియు కరీంనగర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సిబ్బంది అందరికీ నిర్వాహకులు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పు నాకు ఆదర్శం



తాళం చెవి చిన్నదైనా..
పెద్ద తాళాన్ని సులభంగా తీసేస్తుంది
తాళం గుండెల్లో ప్రేమతో దూరిన..
తాళంచెవి సుతారంగా కౌగిలించుకొని..
తాళం మనసును లొంగదీసుకున్నది !
మావాళ్ళు అందరూ నాచుట్టు ఉన్నా..
నాకేమో ఒంటరిగా ఉన్నాననిపిస్తుంది
అందరూ నాతో గుచ్చి గుచ్చి మాట్లాడినా..
మౌనవ్రతం పాటించాలనిపిస్తుంది
నా చుట్టు అవసరాలన్నీ ఉన్నప్పటికీ..
ఏదో లోతైన వెలితి నను వెంటాడుతోంది !
శవయాత్రకు దూరదూరాల నుంచి..
ఎందరో వచ్చి భుజాలపై మోశారు

కష్టాల కుప్పలో గిలగిల్లాడినపుడు..
ఏ ఒకరూ నా వైపు చూడలేదు
ఇదేనేమో కదా నరుల నరక తీరు !
ఉప్పు లాంటి వ్యక్తిత్వం అలవర్చుకో..
ఎవరూ నిన్ను వద్దని దూరం పెట్ట లేరు..
ప్రేమ పెరిగి ఎక్కువగా వాడుకోనూ లేరు !
ఆనందంగా ఉండటానికి అన్నీ అక్కర్లేదు
ఉన్న దాంట్లోనే సంతోషాలను ఆస్వాదించు !
ముడతలు లేని ఇస్త్రీ బట్టలు..
కొద్దిసేపు అందంగా కనిపిస్తాయి
అనైతిక ముడతలున్న నవ నరుల..
వ్యక్తిత్వాలు తాత్కాలిక వెలుగునిస్తాయి !

మధుపాళీ

## కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ.




**జనసైన్యం సిటి**

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మహిళా , శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమన్వయంతో కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా పరిషత్ కార్యాలయం నుండి గీత భవన్ చౌరస్తా వరకు కొనసాగిన ఈ ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రసాద్ లు ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు.బాల కార్మికులు లేని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించి, “బాల కార్మికుల రహిత దుకాణం” స్టిక్కర్లను అంటించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి చంద్రప్రకాశ్ రెడ్డి, సీడీపీఓలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ సిబ్బంది శాంత, తిరుపతి, సాదినేని రమేష్, కార్మిక శాఖ అధికారులు, పోలీసు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని గుర్తించడం కష్టంగా మారింది




బోయిన్‌పల్లి, (జన సైన్యం న్యూస్ )

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం గుర్తింపు బోర్డు నిర్లక్ష్యానికి గురవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన బోర్డుపై రంగు పూర్తిగా వెలిసిపోవడంతో పాటు అక్షరాలు స్పష్టంగా కనిపించకపోవడంతో కార్యాలయాన్ని గుర్తించడం కష్టంగా మారింది.ఎండలు, వర్షాల ప్రభావంతో బోర్డు శిథిలావస్థకు చేరడంతో తొలిసారిగా కార్యాలయానికి వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ధ్రువపత్రాలు, రెవెన్యూ సంబంధిత పనుల కోసం వచ్చే ప్రజలు కార్యాలయాన్ని వెతకాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రభుత్వ కార్యాలయాలకు స్పష్టమైన గుర్తింపు బోర్డులు ఉండటం ప్రజల సౌకర్యార్థం అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు.బోయిన్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న బోర్డు పూర్తిగా రంగు కోల్పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాత బోర్డును తొలగించి, స్పష్టమైన అక్షరాలతో నూతన గుర్తింపు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, పరిశుభ్రత, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆధునిక భారతదేశానికి పునాదులు వేసిన నెహ్రూ



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

స్వాతంత్ర్యం సాధించిన తరువాత భారతదేశం ఎదుర్కొన్న అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే -- రాజకీయ స్వేచ్ఛను ఆర్థిక, శాస్త్రీయ, పారిశ్రామిక శక్తిగా ఎలా మార్చాలి? బ్రిటిష్ పాలన దేశానికి రైల్వేలు, కొన్ని పరిపాలనా వ్యవస్థలు వదిలి వెళ్లినప్పటికీ, భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత, పేద, నిరక్షరాస్య దేశంగానే మిగిలింది. ఉక్కు పరిశ్రమలు లేవు, భారీ యంత్రాల తయారీ లేదు, శాస్త్రీయ పరిశోధన పరిమితంగా ఉంది, ఉన్నత సాంకేతిక విద్యాసంస్థలు దాదాపు లేవు. ఇలాంటి సమయంలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశ నిర్మాణాన్ని కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా నాగరికత పునర్నిర్మాణంగా చూశారు.

నెహ్రూ అభివృద్ధి నమూనాకు మూడు ప్రధాన స్తంభాలు ఉన్నాయి. మొదటిది భారీ పరిశ్రమలు, రెండవది శాస్త్ర--సాంకేతిక విద్య, మూడవది నీటి పారుదల--విద్యుత్ ప్రాజెక్టులు. వీటిని ఆయన “ఆధునిక భారతదేశ దేవాలయాలు”గా అభివర్ణించారు.

స్వాతంత్ర్యం అనంతరం ప్రారంభించిన తొలి పంచవర్ష ప్రణాళిక (1951--1956) ప్రధానంగా వ్యవసాయం, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధిపై దృష్టి పెట్టింది.

రెండవ పంచవర్ష ప్రణాళిక (1956--1961) దేశ పారిశ్రామిక విప్లవానికి పునాది వేసింది. ఆర్థికవేత్త పి.సి. మహలనోబిస్ రూపొందించిన నమూనాను అనుసరించి భారీ పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.

నెహ్రూ కాలంలో ప్రారంభమైన అతిపెద్ద బహుళార్థక నదీ లోయ ప్రాజెక్టులలో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ (1948, ఝార్ఖండ్--పశ్చిమ బెంగాల్ ప్రాంతం) ముఖ్యమైనది. అమెరికాలోని టెన్నెస్సీ వ్యాలీ అథారిటీ నమూనాలో దీనిని రూపొందించారు. వరద నియంత్రణ, విద్యుత్ ఉత్పత్తి, సాగునీటి సరఫరా వంటి అనేక ప్రయోజనాలను ఇది అందించింది.

భాక్రా--నంగల్ ఆనకట్ట (నిర్మాణ ప్రారంభం 1948, పంజాబ్--హిమాచల్ ప్రదేశ్ సరిహద్దు) స్వతంత్ర భారతదేశానికి ప్రతీకగా నిలిచింది. సట్లెజ్ నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు ఉత్తర భారత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మార్చేసింది. హరిత విప్లవం విజయానికి ఇది కీలక మౌలిక వసతిని అందించింది.

హీరాకుడ్ ఆనకట్ట (1957, సంబల్పూర్ జిల్లా, ఒడిశా) ప్రపంచంలోని పొడవైన మట్టి ఆనకట్టలలో ఒకటిగా గుర్తింపు పొందింది. వరద నియంత్రణ, విద్యుత్ ఉత్పత్తి, సాగునీటి సరఫరాలో ఇది గొప్ప పాత్ర పోషించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (1955లో శంకుస్థాపన, నల్గొండ--పల్నాడు ప్రాంతం, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్) దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద నీటిపారుదల ప్రాజెక్టులలో ఒకటి. కృష్ణా నదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించింది.

తుంగభద్ర ప్రాజెక్టు (1953, కర్నాటక--ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం), గాంధీ సాగర్ ఆనకట్ట (1960, మందసౌర్ జిల్లా, మధ్యప్రదేశ్), చంబల్ లోయ ప్రాజెక్టు (రాజస్థాన్--మధ్యప్రదేశ్) కూడా నెహ్రూ అభివృద్ధి దృష్టికి నిదర్శనాలు.

భారీ పరిశ్రమల రంగంలో నెహ్రూ చేసిన కృషి భారత ఆర్థిక చరిత్రలో ప్రత్యేక అధ్యాయం. భిలాయ్ స్టీల్ ప్లాంట్ (1955, దుర్గ్ జిల్లా, నేటి ఛత్తీస్‌గఢ్) సోవియట్ యూనియన్ సహకారంతో నిర్మించబడింది.

రూర్కెలా స్టీల్ ప్లాంట్ (1955, సుందర్‌గఢ్ జిల్లా, ఒడిశా) పశ్చిమ జర్మనీ సహకారంతో ఏర్పడింది. దుర్గాపూర్ స్టీల్ ప్లాంట్ (1957, పశ్చిమ బెంగాల్) బ్రిటన్ సహకారంతో నిర్మించబడింది. ఈ మూడు ఉక్కు కర్మాగారాలు భారత పారిశ్రామికీకరణకు వెన్నెముకగా మారాయి.



హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (1958, రాంచీ, నేటి ఝార్ఖండ్) దేశంలో భారీ యంత్రాల తయారీకి కేంద్రంగా మారింది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ -- భెల్ (1964, భోపాల్, మధ్యప్రదేశ్‌లో తొలి యూనిట్) స్థాపనకు నెహ్రూ కాలంలోనే పునాది పడింది. విద్యుత్ ఉత్పత్తి పరికరాలు, టర్బైన్లు, పారిశ్రామిక యంత్రాల తయారీలో భెల్ దేశ స్వావలంబనకు తోడ్పడింది.

చమురు రంగంలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ -- ఓఎన్‌జీసీ (1956, డెహ్రాడూన్, ఉత్తరాఖండ్) స్థాపన చారిత్రక ఘట్టం. దేశీయ చమురు, సహజవాయువు అన్వేషణకు ఇది ప్రధాన సంస్థగా ఎదిగింది.

భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో బ్యాంకింగ్ రంగానికీ ప్రాధాన్యత ఇచ్చారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (1955, ముంబై ప్రధాన కార్యాలయం, మహారాష్ట్ర) ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించే ప్రయత్నం జరిగింది.

విద్యా రంగంలో నెహ్రూ చూపిన దూరదృష్టి నేటికీ భారతదేశానికి గొప్ప ఆస్తిగా నిలిచింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్ -- ఐఐటీ (1951, పశ్చిమ బెంగాల్) స్వతంత్ర భారతదేశ తొలి సాంకేతిక విద్యా సంస్థ. తరువాత ఐఐటీ బొంబాయి (1958, మహారాష్ట్ర), ఐఐటీ మద్రాస్ (1959, తమిళనాడు), ఐఐటీ కాన్పూర్ (1959, ఉత్తరప్రదేశ్), ఐఐటీ ఢిల్లీ (1961, ఢిల్లీ) స్థాపించబడ్డాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా భారత ఇంజనీర్ల ప్రతిభకు ఇవే ప్రధాన కేంద్రాలుగా గుర్తింపు పొందుతున్నాయి.

నిర్వహణ విద్యలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కలకత్తా -- ఐఐఎం (1961, పశ్చిమ బెంగాల్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ -- ఐఐఎం (1961, గుజరాత్) స్థాపించబడ్డాయి. ఇవి భారత కార్పొరేట్ రంగానికి నాయకత్వాన్ని అందించాయి.

ఆరోగ్య రంగంలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ -- ఎయిమ్స్ (1956, న్యూఢిల్లీ) స్థాపన భారత వైద్య చరిత్రలో మైలురాయి. అత్యున్నత వైద్య విద్య, పరిశోధన, చికిత్సకు ఇది కేంద్రంగా మారింది.

శాస్త్రీయ పరిశోధనకు నెహ్రూ అపార ప్రాధాన్యత ఇచ్చారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ -- సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలో అనేక జాతీయ ప్రయోగశాలలు అభివృద్ధి చెందాయి. నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ (న్యూఢిల్లీ), నేషనల్ కెమికల్ లాబొరేటరీ (పుణే), నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ (జంషెడ్‌పూర్) వంటి సంస్థలు శాస్త్రీయ పరిశోధనకు బలమైన పునాదులు వేశాయి.

అణుశక్తి రంగంలో డాక్టర్ హోమీ జహంగీర్ భాభాతో కలిసి నెహ్రూ చేసిన కృషి విశేషమైనది. అటామిక్ ఎనర్జీ కమిషన్ (1948, ముంబై), ట్రాంబే అణుశక్తి కేంద్రం (1954, ముంబై) స్థాపించబడ్డాయి. తరువాత ఇదే భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చెందింది. నేడు భారత అణుశక్తి కార్యక్రమానికి ఇది కేంద్రబిందువుగా ఉంది.

అంతరిక్ష పరిశోధనలో కూడా నెహ్రూ దూరదృష్టి కనిపిస్తుంది. 1962లో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ ఏర్పడింది. ఇదే తరువాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు పునాది అయింది. నేడు చంద్రయాన్, మంగళయాన్ విజయాల వెనుక ఆ ప్రారంభ దశలో వేసిన పునాదులే ఉన్నాయి.

వ్యవసాయ రంగంలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (1952), నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ (1953) వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి దోహదపడ్డాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్థాపనకు కూడా నెహ్రూ ప్రోత్సాహం అందించారు. తరువాతి హరిత విప్లవానికి అవసరమైన మౌలిక వసతులు ఆయన కాలంలోనే ఏర్పడ్డాయి.

చివరిగా... నెహ్రూ వారసత్వాన్ని అంచనా వేయడంలో కేవలం రాజకీయ కోణం సరిపోదు. ఆయన నిర్మించిన సంస్థలను పరిశీలిస్తే ఒక సర్వసమగ్ర దృష్టి కనిపిస్తుంది. ఒకవైపు ఉక్కు కర్మాగారాలు, మరోవైపు ఐఐటీలు; ఒకవైపు ఆనకట్టలు, మరోవైపు పరిశోధనా ప్రయోగశాలలు; ఒకవైపు ప్రజాస్వామ్య వ్యవస్థలు, మరోవైపు అణుశక్తి కార్యక్రమం -- ఇవన్నీ కలిసి ఆధునిక భారతదేశ నిర్మాణానికి పునాదులయ్యాయి. నేడు భారతదేశం ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదగడానికి అనేక తరాల కృషి కారణం.

అయితే ఆ ప్రయాణానికి ప్రారంభ పటాన్ని గీసిన నాయకులలో జవహర్‌లాల్ నెహ్రూ స్థానం ప్రత్యేకమైనది. ఆయనను విమర్శించవచ్చు, ఆయన విధానాలను పునర్మూల్యాంకనం చేయవచ్చు. కానీ స్వాతంత్ర్యం పొందిన వెంటనే ఒక వెనుకబడిన దేశాన్ని శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక, ప్రజాస్వామ్య మార్గంలో నడిపించేందుకు చేసిన ప్రయత్నాన్ని విస్మరించడం చరిత్ర పట్ల అన్యాయం అవుతుంది. భారతదేశం అనే ఆధునిక జాతీయ నిర్మాణంలో నెహ్రూ వేసిన పునాదులు ఇప్పటికీ అనేక రంగాలలో స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి.

# తన శక్తి యుక్తులను మరిచి రెడీమేడ్ అవకాశాలకు వెతికినట్లుంది



**వడ్డేపల్లి మల్లేశం**

*తన శక్తి యుక్తులను మరిచి రెడీమేడ్ అవకాశాలకు వెతికినట్లుశీది అదృష్టం అంటాడు భారతీయ రచయిత ఉపమన్యు చటర్జీ. దానికి మూలం తనలో ప్రతిభ దాగి ఉందని మాత్రం తెలుసుకోలేకపోవడమే పెద్ద బలహీనత .*

సంకలో పిల్లను పెట్టుకొని ఊరంతా వెతికినట్లు అనే ఒక గ్రామీణ ప్రాంత సామెత మన పరధ్యానాన్ని, మన యొక్క ఆలోచనలోని లోపాన్ని, బాధ్యతారాహిత్యాన్ని తెలియచేస్తుంది. అలాగే సాధారణంగా ప్రతి ఒక్కరూ తమ అవకాశాలు జీవితంలోని కలిసి వచ్చే సన్నివేశాల కోసం ఎదురుచూస్తూ మాట్లాడుతూ ప్రస్తావిస్తూ అదృష్టం బాగుంటే కలిసి వస్తుందిలే అనే పరధ్యానంతో మన శక్తిని మనమే బలహీనపరచుకొని అదృష్టం పైన భారం వేసి మన లక్ష్యాన్ని కుదించుకుంటూ ఉన్నాం..ఇది సర్వత్రా కళ్ళ ముందు జరుగుతున్నటువంటి కఠోర సత్యం. అయితే ఇక్కడ ప్రాధాన్యత ఇవ్వడం అనే అంశాన్ని బట్టి దాని యొక్క ఫలితము విజయము ఆధారపడి ఉంటుంది. పరిశీలన, అన్వేషణ, తపన, ఆరాటము, జ్ఞాన సముపార్జన, వెదుకులాట వంటి అంశాల పైన మనం ఎంత శ్రద్ధను కనపరిస్తే అంత విస్తృతమైన రీతిలో మన యొక్క ఫలితాలు శక్తులు సామర్థ్యం స్పష్టమవుతుంది. దీనికి బదులు మన శక్తియుక్తులను తగ్గించుకొని, మన యొక్క విద్యార్హతలు ఆలోచన సరళిని కుదించుకొని, అదృష్టం అనే ఒక నమ్మకం మీద దృష్టి సారించి గాలిలో దీపం మాదిరిగా మన భవిష్యత్తు సవాళ్ల ను వదిలిపెడితే ఫలితాలు చేకూరుతాయా? సాధ్యం కాదు కదా! ఇదే సందర్భాన్ని సన్నివేశాన్ని దృష్టిలో ఉంచుకొని భారతీయ రచయిత ఉపమన్యు చటర్జీ చేసిన వ్యాఖ్య మనలను మనము మరిచి, మన శక్తి యుక్తులను విస్మరించి, అదృష్టం అనే పేరుతో వెతుక్కుంటూ ఒకచోటి నుంచి మరొక చోటికి ప్రయాణించి అలసిపోతున్నాము ఈ ప్రయాణబడలికలో లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నాము అనే ఆవేదన వ్యక్తం చేయడం మనందరికీ సంబంధించిన విషయం. నిజంగా శక్తియుక్తులు లేక కాదు... అవకాశాలు లేక అసలే కాదు ... విశ్వాసములోని లోపం బలహీన క్షణాల వల్ల మాత్రమే మనం అదృష్టం వెంట పరిగెడుతున్నాము అందుకే లక్ష్యాన్ని మనం అందుకోలేక పోతున్నాము అని ఈ రచయిత హెచ్చరిస్తూ ఉంటాడు. ఇక్కడే మనం మన యొక్క లోపాలను సవరించుకోవడం ద్వారా ఆ హెచ్చరికను పుణి కి పుచ్చుకొని లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధారించుకుంటే చక్కటి ఫలితాలను సాధించడం కష్టమేమీ కాదు.

స్వాతంత్రం సాధించిన తర్వాత 1950లో ప్రణాళిక బద్ధంగా ఈ దేశాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 5 ఏళ్లకు ఒక్కసారి పంచవర్ష ప్రణాళిక పేరుతో లక్ష్యాలను ఆదర్శాలను అంచనాలను నిర్ధారించుకొని అందుకు తగినటువంటి వనరులను కేటాయించి కృషిని పురమాయించి ఫలితాలను సాధించడం అనేది జరిగింది. ఇటీవలి కాలంలో ప్రణాళిక సంఘం నీతి ఆయోగ్ గా మారిన తర్వాత దాని ఆచరణలో కొంత తేడా ఉన్నప్పటికీ లక్ష్యం మాత్రం అభివృద్ధి చెందడమే ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడమే. మరి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడానికి మనం అదృష్టం వెంట పరిగెడితే సాధ్యమవుతుందా? అని మనం ప్రశ్నించుకుంటేనే తగిన సమాధానం దొరుకుతుంది. లేదా మన లోపాలను సవరించుకోవడానికి అవకాశం అందుతుంది.

### కార్యకారణ సంబంధాన్ని లోతుగా అన్వేషించాలి

ప్రతి సంఘటనకు మూలం, ప్రతి కార్యానికి కారణం, ప్రతి చర్యకు దాదాపుగా ప్రతి చర్య ఏదో రకంగా ఉంటూనే ఉంటుంది. ఈ రకమైనటువంటి సంబంధాలను తెలుసుకోకుండా వాటి ఫలితాలను అంచనా వేయకుండా నూతన విషయాలను ఆశించడం అత్యాశ అవుతుంది. అయితే మన అంచనా మన లక్ష్యం భారీగా ఉన్నప్పుడు అత్యున్నత స్థాయి అవకాశాలను కూడా అందుకోవడానికి వెనకాడ వలసిన పని లేదు అది మన సామర్థ్యం, సత్తా, సవాల్ లాంటిది. ఇక్కడే దాని అడ్రస్ వెతుక్కునే క్రమంలో మనం తప్పట అడుగులు వేస్తున్నాం. ఇదే సందర్భంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ రవీంద్ర ఠాగూర్లు అన్నటువంటి మాటలను మనం మననం చేసుకోవడం చాలా అవసరం. విజ్ఞాన సము పా ర్జన చేసే క్రమంలో మనకు ఎంత తెలిసినప్పటికీ మరింత నేర్చుకోవాలని తపన, తనకు ప్రాథమిక పరిజ్ఞానం కూడా లేదు అనే ఆలోచన, ఆత్రుత ఉన్నట్లయితే లోతైనటువంటి విజ్ఞానాన్ని సంపాదించే అవకాశం ఉంటుంది. ఒకవేళ పొరపాటున అన్నీ తెలుసని అనుకుంటే గురువు చెప్పే విషయాన్ని లేదా వక్తలు మాట్లాడే అంశాలను మనసులో పెట్టక పోతే మన అహంకారం మనల్ని దెబ్బతీస్తుందని దీని అర్థం. ఇక పరీక్షలు రాసే సమయంలో మాత్రం ఆత్మస్థైర్యంతోని ముందుకు వెళ్లాల్సినటువంటి అవసరం ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని పరీక్షకు సంబంధించినటువంటి సమగ్ర విషయం అంతా కూడా తనకు బాగా తెలుసునని, ఆత్మస్థైర్యాన్ని ముందుగా అలవరచుకుంటే కొంతవరకైనా ప్రకటించడానికి పరీక్షల్లో రాయడానికి మనసు ఆరాటపడుతుంది కనుక విజయం ఎంతో కొంత వరించే అవకాశం ఉంటుంది. అయితే ఇవి కొంత వరకు ఎత్తుగడలు మాత్రమే. ఎత్తుగడలు, ప్రణాళిక అబద్ధమైన కృషి, ఊహ భుజానికి ఎత్తుకొని నియమబద్ధంగా కృషి చేస్తే సాధించే ఫలితం మనకు అనుకూలంగా ఉంటుంది. అలాంటి దానినే అప్పుడప్పుడు ఆత్మ తృప్తి కోసం బలహీనతను బయట పెట్టుకోవడం కోసం మనం అదృష్టం అనే పేరుతో వాడుతూ ఉంటామని విశ్లేషకులు మేధావులు మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కృషి లేకుండా, ఆలోచించకుండా, ప్రణాళిక లేకుండా లక్ష్యాన్ని చేరుకోలేం కదా! అందుకే వీటన్నింటి యొక్క సమాహారం మన లక్ష్య సాధన అని గుర్తించి ఫలితాన్ని సాధించడం కోసం ఏ రకంగా ప్రయాణం చేయాలో గమనాన్ని గమ్యాన్ని నిర్దేశించుకోవాల్సింది మనమే. ఈ క్రమంలో తొందరపాటులో, అదృష్టం అనే భ్రమలో, వెతుక్కుంటూ తప్పటడుగులు వేస్తూ గందరగోళానికి గురి అయితే ఫలితం జీరో అని చెప్పడమే ఈ రచయిత యొక్క ఉద్దేశం. మన శక్తిని అంచనా వేయకుండా, మన ప్రణాళికాబద్ధమైన కృషిని ఆలోచించకుండా, అహర్నిశలు చేసిన కృషిని ఆమోదించకుండా ఏదో తాత్కాలికంగా ఎవరో ఇచ్చిన సలహా వల్లనే తన విజయం చేకూరిందని నమ్మే గుడ్డి నమ్మకమే వ్యక్తి యొక్క ఔన్నత్యాన్ని శక్తిని దెబ్బతీస్తుంది. తన ప్రతిభను, శక్తిని, మూర్తిమత్వ వికాసాన్ని ప్రణాళిక బద్ధమైన కృషిని ప్రతి వ్యక్తి కూడా అంగీకరించి తీరాలి ఆమోదించాలి. తన ప్రతి అడుగులోనూ ఈ దశలు ఉంటాయని గుర్తిస్తే కొంత వెనక ముందు అయినా కొంత అటు ఇటుగానైనా వ్యక్తులు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది." అనగననగరాగ మతిశ ఇల్లుచునుండు తినగా తినగా వేము తీయనుండు" అనే వేమన పద్యాన్ని ఒక్కసారి పరిశీలిస్తే మనిషి యొక్క కృషిని ఆరాటాన్ని సాధనను తపనలోని పోరాటపటి మను అంచనా వేయవచ్చు. భౌతికమైనటువంటి విషయాలను పక్కనపెట్టి అమూర్త భావనలకు అవకాశం ఇస్తే మన కృషిని మనమే నిందించుకున్నట్లు. మనం చేసిన ప్రణాళికా బద్ధమైన కృషి ఏటిలో పిసికిన చింతపండు అయిపోయినట్లు అని అర్థం చేసుకోవాలి. ఏ ఇతర ప్రాణికోటికి లేనటువంటి వివేచన, ఆలోచన, మే ధో సంపత్తి మనకు ఉన్నాయి కనుక వాటిని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా మానవ జీవిత పరమార్థాన్ని, అసాధ్యమైన విషయాలను సాధ్యం చేసే స్థాయిని నిజం చేయడానికి అవకాశం ఉంటుంది. అనేకమంది శాస్త్రవేత్తలు మేధావులు, తత్వవేత్తలు, న్యాయ కోవిదులు, ఆరోగ్య నిపుణులు, విద్యావేత్తలు తమ ఊహకు మరింత పదును పెట్టడం వల్లనే కొత్త మందులను, చట్టాలను, జ్ఞానాన్ని, శాస్త్రాన్ని, పరిష్కారాలను, విశ్లేషణను, అన్వేషణను, అంతి మంగా కొత్త సూత్రాలను, వస్తువులను, పదార్థాలను, లక్షణాలను కనిపెట్టడానికి అవకాశం ఏర్పడింది. ఇది అంతా మనిషి ఒక ప్రణాళిక బద్ధంగా జరిపిన కృషి వల్లనే సాధ్యమైంది కానీ అదృష్టాన్ని నమ్ముకొని అంచనా లేకుండా లక్ష్యాన్ని నిర్ధారించుకోకుండా సాధ్యమైన పనులు కావివి.

" మానవుడే మహనీయుడు శక్తి యుతు డు యుక్తిపరుడు మానవుడే మాననీ యు డు" అంటూ ఆరుద్ర రాసిన పాటలో సృష్టికి ప్రతి సృష్టిని మనిషి ఎలా నిర్మించగలిగాడు? అసాధ్యమైన పనులను ఎలా సాధ్యం చేశాడు? నూతన పరికల్పనలకు ఎలా జీవం పోశాడు? అన్న కఠోర వాస్తవాలను కళ్ళ ముందు సాక్షాత్కరింప చేసిన విషయం మనకు తెలుసు. అయినా మనిషి తన శక్తిని మరిచి తన మీద తనకు అనుమానం పె నవేసుకోగా అదృష్టాన్ని నమ్ముకొని పతనానికి చేరుకుంటున్నాడు అంటే నిజంగా అది మానవ బలహీనత, తప్పిదము, అనాలోచిత చర్య, అంతకుమించి పరాన్న జీవి బతుకు, బానిస మనస్తత్వం అనడంలో అతిశయోక్తి లేదేమో! ప్రతి విషయంలోనూ సవాలు విసిరి, ప్రతి సమస్యకు పరిష్కారాన్ని కనుగొనే రీతిలో ఆలోచించి, మే ధో మదనంతో సృష్టికి మరో సృష్టి చేయగలిగే స్థితిలో ఉన్న మనం భవిష్యత్తులో మరిన్ని కొత్త నూతన ఆవిష్కరణలకు జీవం పోయగలమని, అసాధ్యం ఏదీ లేదని, రుజువు చేయగలిగే స్థితిలో ఉండి తలవంచితే మాత్రం విజయం చేకూరదు. బలహీనత వైపు మొగ్గుచూపితే అన్ని అపశకునాలే జాగ్రత్త!








## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య కోరారు. శుక్రవారం ఆయన ఊషన్నపల్లిలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఒక ప్రభుత్వ పాఠశాల నడవాలంటే నెలకు సుమారుగా 8 నుంచి 10 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని, ఆ డబ్బంతా ప్రజలదేనన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో ఉండగా, సుదూర ప్రాంతాలకు వెళ్లి, ప్రైవేటులో చదువుకొనడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు వృధా చేసుకోవద్దని, తమ గ్రామంలోనే ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి, అక్కడి ఉపాధ్యాయుల చేత చక్కగా చదువు చెప్పించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు, సాంకేతిక విద్య అందుబాటులో ఉందని, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయుల సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.

## సిపిఐ నేత నారాయణ దంపతుల అరుదైన నిర్ణయం

**జనసైన్యం సిటి**

జీవితాంతం సంపాదించిన మొత్తం ఆస్తిని వృద్ధాశ్రమానికి దానం చేయనున్న నారాయణ దంపతులు. సమాజ సేవే లక్ష్యంగా ఆస్తి విరాళం ప్రకటించిన సిపిఐ నాయకుడు. నిరాడంబర జీవనశైలికి మరోసారి నిదర్శనంగా నిలిచిన నారాయణ దంపతులు. వృద్ధుల సంక్షేమం కోసం ఆస్తి వినియోగించాలని నిర్ణయం. వృద్ధాశ్రమాల నిర్వహణకు ఆర్థిక సహాయం అందించాలన్న సంకల్పం. రాజకీయాలకు అతీతంగా ప్రశంసలు అందుకుంటున్న నారాయణ దంపతులు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఆస్తి విరాళం వార్త. సంపాదించినదంతా సమాజానికే అంకితం చేస్తున్నామని స్పష్టం. సేవాభావం, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా నిలిచిన నిర్ణయం.



నేటి రాజకీయాల్లో అరుదైన ఉదాహరణగా అభివర్ణిస్తున్న నెటిజన్లు.? వందలాది మంది వృద్ధుల జీవితాల్లో వెలుగు నింపనున్న విరాళం. ప్రజా సేవకే ప్రాధాన్యం ఇచ్చిన నారాయణ దంపతుల నిర్ణయంపై హర్షం. సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప ఆలోచనకు ప్రశంసల వెల్లువ. దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన సిపిఐ నేత దంపతుల నిర్ణయం.

# Hello... SULTANABAD

Now **Neha Concept High School**
Under the management of

## Siddartha
## GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE

IVY CBSE HIGH SCHOOL

Narsaiahpalli, Mndl: **SULTANABAD,** Peddapalli District
**90633 69083**

30 YEARS OF EXCELLENCE SIDDARTHA GROUP OF SCHOOLS

ADMISSIONS OPEN 2026 - 27 Day & Residential



Sripal Reddy Dasari
Chairman



K.VISHWAKSEN

TELANGANA STATE 6th RANK

TOP SSC MARKS 592 /600

KARIMNAGAR DISTRICT 1st RANK

TOTAL STRENTH - 452 | ABOVE 570 MARKS - 31 | ABOVE 550 MARKS - 122 | ABOVE 500 MARKS - 306

30 YEARS OF EXPERIENCE · ACADEMIC EXCELLENCE · IIT FOUNDATION · TRANSPORT · RESIDENTIAL

BHAGATHNAGAR 92906 69083 | MANKAMMATHOTA 9205 69083 | CHOPPADANDI 91778 69083 | VIDYANAGAR 99128 69083 | IVY CBSE HIGH SCHOOL 90946 12222